# అర్థంకాని విషయం

రచన :
శ్రీ వి. విజయభాస్కర్.

నా పేరు రామలక్ష్మి, **M.B.B.S.** పాసయ్యాను. కొంతకాలం ఉస్మానియాలో శిక్షణ పొందాను. ప్రస్తుతం డాక్టర్ గా పనిచేయుచున్నాను నేను చదువుకునే రోజుల్లో నేనొక రచయిత్రిని కావాలనుకునే దాన్ని. దానికి కారణమంటూ లేక పోలేదు. అప్పుడు నేను ప్రతి విషయం గురించి సూక్ష్మంగా ఆలోచించేదాన్ని, నా కిష్టం. కాని వాటిని నిశితంగా విమర్శించే దానిని. అప్పుడప్పుడు సమాజంలో దురాచారాలను కరపత్రాలద్వారా వెల్లడిచేసేదాన్ని. మా కాలేజీలోని తోటి విద్యార్థులు ఈ నా ప్రవర్తన చూసి ఇదొక పిచ్చి రచయిత్రి అవుతుందనుకునేవారు. వాళ్ళ మాటలు నన్ను మరీ ఉద్రేకపూరితురాల్ని చేసేవి.

ఒక నాడు నాలో నిగూఢంగా దాగియున్న అనుమానాన్ని నివృత్తి చేసుకోదలచి నా స్నేహితురాలు సుకన్యతో "నీతో కొంచం సేపు మాట్లాడాలి." అన్నాను.

"మళ్ళీ సమాజంలో దురాగతం ఏమయినా జరిగిందా?" నవ్వుతూ హాస్యం చేసింది. నాలో కొంచం కోపం వచ్చిన మాట నిజమేగాని తమాయించుకున్నాను.

"ప్రభుత్వం కులమత బేదం లేదంటి కదూ!"

"అవును, కుల మత బేదం నిర్మూలింపబడితేనే గాని, ఈ సమాజానికి వెలుగు కనిపించదు."

"యూ ఆర్ కరెక్ట్! ఇప్పుడు నా సందేహం తీర్చాలి."

అనుమానంగా నా ముఖంలోకి చూస్తూ "అలాగే" అన్నది.

"మాకులం తెలుసుకదా? బ్రాహ్మణకులం. అంటే ఫార్వర్డ్ కాస్ట్. మీది తక్కువ కులం. అంటే షెడ్యూల్డ్ కాస్ట్. మన గవర్నమెంట్ కాలేజీలలో కూడా ఇదే మాదిరిగా రిజిష్టర్ లో ఉంటుంది కదూ! ఉంటుంది. అలా ఎందుకూ అంటాను."

సుకన్య కొంచం సేపు తల గోక్కుని "బలే చిక్కే తెచ్చిపెట్టావే." అని, "వెనకబడిన తరగతులవారికి కొన్ని ప్రత్యేక సదుపాయాలు కల్పించడానికే ఈ కులాల పట్టింపు".

"కుల మత బేదం లేదని చెపుతూ కూడా ప్రతీ దానిలోనూ, ప్రతీ డిపార్ట్ మెంట్ లోనూ ఇలా సదుపాయాలంటూ స్వార్థం చూపడంలో నాకు అర్థం కనిపించడంలేదు." అన్నాను.

"వెనక బడిన తరగతుల వారిని పైకి తీసుకువస్తేనేకదా! అందరూ సమానమయ్యేది."

"అలాంటప్పుడు ఎక్కువ కులస్థుల్లో కూడా కూటికి లేనివాళ్ళు ఉన్నారు. అది సరేగాని నే

---

మంది అగుపడ్డారు. ప్రతి వారికళ్లలో ఎదో ఆవేదన కనపడుతుంది. రాజుతో ఎవరో అన్నారు 'మీ అమ్మ చనిపోయింది' అని. మందులు జారవిడిచి బావురుమంటూ తల్లిపై పడి ఏడ్వ సాగాడు.

రాజు తర్వాత అనుకున్నాడు తను సినిమాకు వెళ్ళకుండా అప్పుడే మందులు తెచ్చి ఇస్తే అమ్మ బ్రతికేదేమోనని. కాని ఇప్పుడు అనుకొని ఏం ప్రయోజనం.

సినిమా పిచ్చికి అమ్మ బలైయింది.

నొక కథ చదివాను. అది నీకెలాంట అభిప్రాయం కలిగిస్తుందో చెప్పు.

పూర్వకాలంలో ఒక రాజు తన దేశంలో బిచ్చగాళ్ళు, దరిద్రులూ ఉండకూడదని ఒక ప్రణాళిక తయారుచేయ దలిచాడు. దీని విషయమై మంత్రిని సంప్రదించి ముందు కొందరు బిచ్చగాళ్ళకూ కొందరు దరిద్రులకు, కొందరు, నిరుపేదలకు, కొందరు గతిలేని వృత్తిపని వాళ్ళకు కొంత ధన సహాయం చేశాడు. ఒక సంవత్సరం తర్వాత రాజు రహస్యంగా వారి స్థితిగతులను తెలుసుకోగా, బిచ్చగాళ్ళూ, దరిద్రులూ, డబ్బు ఏమి చేయాలో తెలియక తాగి తందనాలాడారు. వృత్తి పనివారు మరికొందరు మాత్రం వారి వృత్తిలో అభివృద్ధి సాధించారు. అప్పటినుండి రాజు దేశంలో బీదతనం, దారిద్ర్యం ఉండకూడదనే పట్టుదల మాని సమయోచితంగా రాజ్యం చేయసాగాడు.

మన ప్రభుత్వం కూడ ముందు రాజులాంటి మనస్తత్వం కలదై ఉండాలి. రాజు తొందరలోనే తన తప్పును తెలుసుకున్నాడు. మన ప్రభుత్వం మాత్రం ఇలా స్వార్థ బుద్ధితో వ్యవహరిస్తూ తెలివి గలవాళ్ళను వెనకకు నెట్టేస్తూ, మిగతవాళ్ళకు అగ్ర స్థానం కల్పిస్తుంది. పైగా కులమత బేదం లేదంటూ ప్రకటన నిస్తుంది. నీవు హరిజను పిల్లవని అలా అన లేదు. సమాజాన్ని దృష్టిలో పెట్టుకుని మాట్లాడాను. దీనిపై నీ అభిప్రాయం?

"నీవు చెప్పినదాంట్లోకూడా న్యాయం లేకపోలేదు. అయినా అంతటి రాజకీయ పరిజ్ఞానం నాకు లేదు" అన్నది.

"అయితే కాలేజీలలోని, హైస్కూళ్ళల్లో

# రచయితలకు మనవి

— క —

యథారీతిగా వచ్చే నెల 19వ తేదీన "కథాంజలి" దీపావళి సంచిక వెలువడుతుందని ప్రకటించడానికి సంతోషిస్తున్నాను. ప్రతి ప్రత్యేక సంచిక ఆకర్షణీయమైన రూపంతో మీ ముందు సాక్షాత్కరిస్తున్న సంగతి మీకు తెలియంది కాదు.

పాఠకుల హృదయాలను చూరగొనాలనే ఆకాంక్షతో ఈ దీపావళి సంచికను సర్వాంగ సుందరంగా బయటికి తీసుకుని రాదలచాను. దీనికి సంబంధించిన పనికూడా ప్రారంభమయింది.

నా ప్రయత్నానికి అమూల్యమయిన రచయితల ప్రోత్సాహం అవశ్యం కావలసి ఉంటుందని నేను యిక్కడ వేరె చెప్పనక్కర్లేదు. చక్కని కథలతో పాటు రాజకీయ, ఆర్థిక, సాంఘిక, చారిత్రక విషయాల మీద వైజ్ఞానిక, కాంతులను ప్రసరించేవ్యాసాలను క్లుప్తంగా వ్రాసి రచయితలు 25-9-79 తేదీ లోపల అందజేయాలని మనవి. ఏ పరిస్థితులలోను ఈ వ్యాసాలు అచ్చులో మూడు, నాలుగు పుటలకు మించకూడదు.

దీపావళి సంచిక పని ప్రారంభమయిందని మరొకసారి రచయితలకు మనవి చేస్తున్నాను. వెంటనే వారు తమ వ్యాసాలను పంపి, "కథాంజలి" యొక్క ముందడుగుకు దోహదం చేయాలని మరొకసారి విజ్ఞప్తి చేస్తున్నాను.

ఎ. ఎన్. రాఘవాచారి,
సంపాదకుడు.

గాని. పేరు అడిగేటప్పుడు. ''మనం కులమత భేదం లేనివాళ్ళం భారతీయులం'' అంటే ఏకుల మని అడుగుతారు ఎందుకు?

త్వరలోనే కేంద్రంలో మంత్రిపదవి కొట్టే సేటట్టున్నావే! చమత్కారంగా నవ్వింది సుకన్య.

''సుకన్య! ఉద్రేకంతో అంటున్నాననుకోకు ఉదాహరణకు ఒక విషయం చెబుతాను:- మా తల్లిదండ్రులవి రెండు వేర్వేరు కులాలు. మా మేనమామ, అత్తలవి వేర్వేరు విరుద్ధమయిన కులాలు. మా మేనత్త మామలవి రెండు వేర్వేరు విరుద్ధమయిన కులాలు. మా అక్క హరిజన కులస్థున్ని ప్రేమించి పెళ్ళాడింది. ఇపుడు మాదేకులం? పార్వర్డ్ కాస్టా! బ్యాక్ వర్డ్ కాస్టా! షెడ్యూల్డ్ కాస్టా!?''

''రామలక్ష్మి! సమాజాన్ని గాని, ప్రభుత్వాన్ని గాని ఎదిరించడమంటే కొండతో ఢీ కొన్నట్లే!'' అని ''నాకు ఈ రాజకీయమంతా తల నొప్పిస్తుంది.'' అంటూ వెళ్ళిపోయింది సుకన్య.

ఇప్పటికీ నాకు అర్ధం కాని విషయ మొక్కటే! కులమత బేదం లేదని చెబుతూ కొన్ని కులాలకు మాత్రం ప్రత్యేక సదుపాయాలు కల్పించడం ఇంకా ఎన్ని శతాబ్దాల వరకు? అని.

ప్రస్తుతం ఏమాత్రం నాకు సమయం దొరికినా ''అర్థంకాని విషయం'' గురించే ఆలోచిస్తూ ఉంటాను. కాని ఇప్పటికీ అది తేలలేదు.

★



ఆనందలక్ష్మి ఆర్ట్ మూవీస్ వారి

వర్ణచిత్రం

'మహాశక్తి''లో

గిరిబాబు, జయమాలిని.